

# నవభూమి

## తెలంగాణ అనుబంధం

07 ఫిబ్రవరి,2025 శుక్రవారం పేజీలు:3

www.epaper.navabhoomi.in


# ఐక్యమత్యమే మా బలం

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలతో సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** “పడవకు రంధ్రం పడితే దాన్ని నడిపేవాడే కాదు.. ఆ పడవలో కూర్చున్న అందరూ మునుగుతారు. అలాగే పార్టీ బలంగా ఉంటేనే ప్రభుత్వమూ బలంగా ఉంటుంది. అందరం కలిసికట్టుగా ఉంటేనే పార్టీ బలంగా ఉంటుంది” అని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలతో సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఎవరూ పార్టీ లైన్ దాటొద్దని, క్రమశిక్షణతో మెలగాలని.. గురువారం మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో గురువారం జరిగిన పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సమావేశంలో హెచ్చరించారు. “రాజకీయాల్లో నమ్మకమే ప్రధానం. నమ్మకంతో పనిచేస్తేనే ప్రజలు విశ్వసిస్తారు. ఫలితమూ దక్కుతుంది” అని ఆయన పేర్కొన్నారు. ఎప్పుడూ నాయకుని ఆలోచనా విధానం గురించి తెలుసుకుని పనిచేయాలని.. రాహుల్‌గాంధీ ఆలోచనా విధానాన్ని అర్థం చేసుకునే రాష్ట్రంలో కులగణన, ఎస్సీ వర్గీకరణ నిర్ణయాలను తీసుకున్నామని రేవంత్ గుర్తుచేశారు. ఈ నిర్ణయాలతో తెలంగాణ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ఇక మీదట తరచుగా కలుస్తూ ఉందామని, సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వారికి సూచించారు. అలాగే ప్రభుత్వం తీసుకునే విధానపరమైన నిర్ణయాలపై క్యాబినెట్ అనుమతి లేకుండా ఎవరూ అడ్డగోలు ప్రకటనలు చేయవద్దని హెచ్చరించారు. అలాంటినిర్ణయాలను.. మంత్రివర్గం నిర్దేశించినవారు మాత్రమే ప్రకటించాలన్నారు. సమగ్ర కులగణన సర్వే, ఎస్సీ వర్గీకరణ చరిత్రాత్మక నిర్ణయాలని.. దేశంలోనే మొదటి సారిగా తెలంగాణ ప్రభుత్వం వాటిని చేపట్టిందని సీఎం ఈ భేటీలో పేర్కొన్నారు. నిధులకు కొరత ఉన్నా.. రైతు రుణమాఫీ అమలు, సన్న వడ్లకు బోనస్, 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్తు, రూ.500కే వంట గ్యాస్, రైతు భరోసా తదితర పథకాలనూ అమలు చేస్తూ వస్తున్నామన్నారు. “ఏడాది పాలనలో మనం సాధించింది తక్కువేం కాదు. అయితే.. చేసింది ప్రజలకు చెప్పుకోలేక పోతున్నాం. చేసింది చెప్పుకోవడానికి మొహమాట పడాల్సిన అవసరం లేదు. దూకుడుగా ముందుకు వెళదాం” అన్నారు. కులగణన, ఎస్సీ వర్గీకరణ అంశాలతో పాటు ఏడాదిలో అమలు చేసిన కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని.. ఇందుకోసం మండలాలస్థాయిలో అంబేడ్కర్ విగ్రహాల నుంచి పెద్ద ఎత్తున ర్యాలీలు తీయాలని సూచించారు. కొత్త ఎమ్మెల్యేలు మొదటిసారి గెలవడం తేలికేనని, ప్రజలతో మమేకమైతేనే రెండోసారి గెలుస్తారని పేర్కొన్నారు.

కులగణన, ఎస్సీ వర్గీకరణ నిర్ణయాలపై నెలాఖరులోగా రాష్ట్రంలో రెండు భారీ బహిరంగ సభలను నిర్వహించనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. కులగణన సర్వేపై సూర్యాపేటలో లక్షలాది మందితో.. ఎస్సీ వర్గీకరణపై గజ్వేల్ (లేదా) నర్సాపూర్‌లో భారీ బహిరంగ సభలు ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ఈ సభలకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ, అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను ఆహ్వానించేందుకు ఢిల్లీ వెళుతున్నామన్నారు. దేశంలోనే తొలిసారి కులగణన, ఎస్సీ వర్గీకరణ చేసిన తీరు గురించి రాహుల్‌కు, ఖర్గేకు వివరించనున్నట్లు వెల్లడించారు. కాగా.. ఈ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేల్లో పలువురు.. తీన్మార్ మల్లన్న వ్యవహారశైలిని తప్పుబట్టారు. పార్టీ లైన్ దాటి మాట్లాడిన వారిపై క్రమశిక్షణ చర్యలు



తీసుకోవాల్సిందేనని డిమాండ్ చేశారు. ఇక.. రైతు రుణమాఫీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు వంటి అనేక పథకాలు అమలు చేస్తున్నా వాటిని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లలేక పోతున్నామని పార్టీ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తదితరులు ఆవేదన వెలిబుచ్చారు. స్థానిక ఎన్నికల్లో బలహీన వర్గాలకు 42 శాతం టిక్కెట్లు ఇస్తామంటూ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన ప్రకటన హర్షణీయమని.. దీనివల్ల ఆ వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం లభిస్తుందని జీవన్‌రెడ్డి అన్నారు. రైతు భరోసా సహా వివిధ కార్యక్రమాలకు, నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులకు త్వరిత గతిన నిధులు విడుదల చేస్తామని పార్టీ ఎమ్మెల్యేలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. స్థానిక ఎన్నికల నేపథ్యంలో.. సర్కారు చేసిన పనులన్నింటినీ ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. శాస్త్రీయంగా కులగణన సర్వే జరిగిన తీరు గురించి మంత్రి ఉత్తమ్ వివరించగా.. ఎస్సీ వర్గీకరణ జరిగిన తీరు గురించి మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడించారు. ఎస్సీ వర్గీకరణకు సంబంధించి సుప్రీం కోర్టు తీర్పు వెలువడిన కొన్ని గంటల్లోనే దాని అమలుకు సంబంధించి శాసనసభలో ప్రకటన చేసిన సీఎం రేవంత్ రెడ్డి.. వర్గీకరణ అమల్లోకి వచ్చిన తర్వాతనే రిక్రూట్‌మెంట్లు చేపడతామని చెప్పారని గుర్తుచేశారు.

స్పీకర్ ప్రసాద్‌కుమార్, ఎమ్మెల్యేలు మల్రెడ్డి రంగారెడ్డి, వాకాటి శ్రీహరి, దొంతి మాధవరెడ్డి మినహా ఈ సమావేశానికి అందరు ఎమ్మెల్యేలూ హాజరయ్యారు. రాని వారు వ్యక్తిగత కారణాలతోనే హాజరు కాలేదని పార్టీ వర్గాలు తెలిపాయి. అలాగే పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలు పదిమంది హాజరు కాలేదు. కులగణన సర్వేకు సంబంధించి ప్రభుత్వంపై విమర్శలు చేసిన తీన్మార్ మల్లన్న కూడా రాలేదు. కాగా.. ఈ భేటీ అనంతరం సీఎం రేవంత్ ప్రత్యేక విమానంలో ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ఆయనతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీ తదితరులూ వెళ్లారు. రాహుల్‌ను, ఖర్గేను కలిసి కులగణన, ఎస్సీ వర్గీకరణ సభలకు రావాలని ఆహ్వానించనున్నారు.

మరో మూడు రోజుల్లో టీపీసీసీకి నూతన కార్యవర్గం ఏర్పాటు కానున్నట్లు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ వెల్లడించారు. కార్యవర్గం కూర్పునకు సంబంధించి.. గురువారంనాటి సమావేశంలో పార్టీ ఎమ్మెల్యేల అభిప్రాయాలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. స్థానిక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం, తీసుకోవాల్సిన జాగ్రత్తలతోపాటు ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించే కార్యాచరణనూ సూచించామన్నారు.

# మాదాపూర్‌లో మళ్లీ డ్రగ్స్ పట్టివేత

**హైదరాబాద్, ఫిబ్రవరి 06:** మాదాపూర్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, వ్యాపారస్తులే లక్ష్యంగా చేసుకుని డ్రగ్స్ విక్రయిస్తున్న వ్యక్తిని ఎస్ఓటీ పోలీసులు గురువారం అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద నుంచి 11 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని మాదాపూర్ పోలీసులకు అప్పగించారు. మరోవైపు డ్రగ్ విక్రయిస్తున్న ఒలివర్ అలియాస్ జాన్సన్‌ను అరెస్ట్ చేశామని టాస్క్ ఫోర్స్ డీసీపీ సుధీంద్ర బుధవారం హైదరాబాద్‌లో వెల్లడించిన విషయం విధితమే. హైదరాబాద్‌లో డ్రగ్స్ సరఫరా చేయడానికి డ్రగ్ పెడర్లు వచ్చినట్లు తమకు సమాచారం అందిందని చెప్పారు. ఈ నేపథ్యంలో లంగర్ హౌస్ పోలీసులతో కలిసి నార్కోటిక్ పోలీసులు జాయింట్ ఆపరేషన్ నిర్వహించారన్నారు. దీంతో డ్రగ్స్ కేసులో ఆఫ్రికాకి చెందిన ముగ్గురు డ్రగ్స్ నిందితులను అరెస్ట్ చేశామని వివరించారు. 2009లో జాన్సన్ అలియాస్ జాన్.. బిజినెస్ వీసాపై ఇండియాకు వచ్చాడని.. అతడి వీసా గడువు 2013లో ముగిసిందని తెలిపారు. ఇండియా వచ్చిన అనంతరం అతడు డ్రగ్స్ సరఫరా చేస్తూ వస్తున్నాడని పేర్కొన్నారు. ఢిల్లీ నుండి బెంగళూరుకు బల్క్‌లో డ్రగ్స్ సప్లై చేసేవాడని చెప్పారు. నైజీరియన్స్‌తో పరిచయం చేసుకొని హైదరాబాద్, బెంగళూరుకు డ్రగ్స్ సప్లై చేస్తున్నాడని వివరించారు. వారి వద్ద నుంచి1300



గ్రాముల ఎండీఎంఏ, రూ. 1.60 కోట్లు డ్రగ్స్ సీజ్ చేశామన్నారు. అలాగే నిందితుడు ఒలివర్ అలియాస్ జాన్సన్‌ను కస్టడీలోకి తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇక రోమియో అనే పాత నేరస్తుడిని సైతం అరెస్ట్ చేశామన్నారు. వీసా గడువు ముగిసిన సెల్ వేస్టార్.. హైదరాబాద్‌లోనే ఉంటున్నారని డీసీపీ సుధీంద్ర వివరించారు అక్రమవలస దారులకు సంకెళ్లు.. స్పందించిన విదేశాంగ మంత్రి ఇంకో వైపు హైదరాబాద్ మహానగరంలో డ్రగ్స్ విక్రయం చాప కింద నీరుగా విస్తరిస్తోంది. పోలీసులు సైతం ముమ్మర తనిఖీలు నిర్వహించానా.. ఈ డ్రగ్స్ విక్రయం మాత్రం ఆగడం లేదు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం సైతం డ్రగ్స్ అంశంలో కఠిన వైఖరి అవలంభిస్తోంది. కానీ డ్రగ్స్ విక్రయాలు మాత్రం ఆగడం లేదు.

## ఎల్బీనగర్ ఘటనపై జీహెచ్ఎంసీ సీరియస్..

# అనుమతులు రద్దు

**హైదరాబాద్, ఫిబ్రవరి 6:** నగరంలోని ఎల్బీనగర్ సెల్లార్ కుంగిన ఘటనపై జీహెచ్ఎసీ సీరియస్ అయ్యింది. భవన నిర్మాణ అనుమతులను బల్దియా రద్దు చేసింది. సెట్ బ్యాక్ లేకుండా అపార్ట్‌మెంట్‌ను నిర్మిస్తున్నారని.. బారికేడింగ్, రిటర్నింగ్ వాల్ లేకుండానే సెల్లార్ తవ్వకం జరిగిందని తేలింది. అసలు జీహెచ్ఎంసీ అధికారులకు సమాచారం ఇవ్వకుండా తవ్వకాలు జరిపారని.. ముగ్గురు మృతికి కారణమయ్యారంటూ బిల్డర్‌పై క్రిమినల్ కేసు పెట్టింది జీహెచ్ఎంసీ. జాగ్రత్తలు పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన కారణంగా జీహెచ్ఎంసీ ఈ కేసు పెట్టింది. అలాగే బిల్డర్‌కు జీహెచ్ఎంసీ షోకాజ్ నోటీసు జారీ చేసింది. ఎల్బీనగర్‌లోని సెల్లార్ లోపల పనిచేస్తుండగా పైనుంచి మట్టిదిబ్బలు కూలి ముగ్గురు కూలీలు మృతి చెందిన ఘటనలో ఓనర్ కుస్మా రమేష్‌పై 106(1) 125 బీఎన్ఎస్ సెక్షల కింద ఎల్బీనగర్ పోలీసులు కేసు




నమోదు చేశారు. మృతులు రాము, వీరయ్య, వాసు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా హాస్పిటల్‌కు తరలించగా.. గాయపడిన బిక్షపతి ఎల్బీనగర్‌లోని కామినేని హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. ప్రస్తుతం శరీరంలో అక్కడక్కడ కొన్ని గాయలతో నిలకడగానే బిక్షపతి ఆరోగ్యం ఉన్నట్లు తెలుస్తోంది. పేదవారు కావడంతో కనీసం హాస్పిటల్ బిల్లు కూడా కట్టలేని పరిస్థితిలో బిక్షపతి కుటుంబం ఉంది.

## కాటమయ్య కిట్లు గౌడన్నలకు రక్షణ



**జన్నారం-నవభూమి :** కల్లు గీసేందుకు తాటి చెట్లు ఎక్కే గౌడన్నలకు కాటమయ్య కిట్లు ఎంతో రక్షణ గా ఉంటాయని కాటమయ్య రక్ష సెఫ్టి కిట్ రాష్ట్ర కో ఆర్డినేటర్ బెల్లం కొండ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండలంలోని బాదం పెల్లి గ్రామదలో ఇందన్ పెల్లి, కిష్టాపూర్, జన్నారం, పొనకల్ గ్రామాలకు చెందిన గీతా కార్మికులకు లక్సట్టిపేట్ ఎక్సజ్ సీ ఐ సమ్మయ్య ఆధ్వర్యంలో కాట మయ్య రక్ష సెఫ్టి కిట్లతో ప్రత్యేక ట్రైనర్ల తో శిక్షణ ఇప్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో అక్కడి గీతా కార్మికులు తాటి చెట్లు ఎక్కేందుకు ఊపయోగిస్తున్న రక్షణ కిట్ల ను పరిశీలించిన తర్వాత కిట్ల పై నిపుణులను సంప్రదించి ప్రభుత్వం వీటిని తయారు చేసిందని అన్నారు. తాటి చెట్టు ఎక్కేటప్పుడు గాని దిగేటప్పుడే గాని ప్రమాదం జరగకుండా ఉంటుందని అన్నారు.గీతా కార్మికులందరికి శిక్షణ అనంతరం రక్షణ కిట్ల ను అందజేస్తామని తెలిపారు. ఈ కార్య క్రమములో ఎక్సజ్ ఎస్ ఐ మౌనిక, బాదంపెల్లి గౌడ సంఘం అధ్యక్షులు నాయిని సత్యాగౌడ్, మండల గౌడ సంఘ అధ్యక్షులు మూల భాస్కర్ గౌడ్, ప్రధాన కార్య దర్శి పోడేటి రవి గౌడ్, గౌడ సంఘం జిల్లా నాయకులు బాలసాని శ్రీనివాస్ గౌడ్, పోడేటి శ్రీనివాస్ గౌడ్, ఒల్లలా నర్సాగౌడ్, మండల గౌడ సంఘం మాజీ అధ్యక్షులు పరకాల తిరుపతి గౌడ్, వివిధ గ్రామాల నుండి వచ్చిన గౌడ కులస్తులు పాల్గొన్నారు

## క్యాతనపల్లి సబ్ స్టేషన్‌లో అదనపు 5 ఎంవిఏ విద్యుత్ ప్రారంభం



**రామకృష్ణాపూర్-నవభూమి-** క్యాతన్ పల్లి 33/11కెవి సబ్ స్టేషన్ లో అదనపు 5ఎంవిఏ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను గురువారం జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ గంగాధర్ చేతుల మీదుగా ప్రారంభిచారు.ఈ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ వలన విద్యుత్ వినియోగదారులకు తక్కువ వొల్టేజ్ సమస్యను అదిగమించడం కొరకు బిగించడం జరిగిందని విద్యుత్ అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఈ ఆపరేషన్ కైసర్, డీఈ యం ఆర్ టీ రాజన్న, ఎడీయం ఆర్ టీ శరత్,మంచిర్యాల రూలర్ ఎడీఈ మోహన్ రెడ్డి, క్యాతన పల్లి ఏఈ ప్రభాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి చేరిక



**రాయపర్తి ఫిబ్రవరి 6 (నవభూమి ):** రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ లోకి రాయపర్తి మండలం జింకురాం తండాకు చెందిన,గుగులోతు యాకుబ్ ,కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతున్న,సంక్షేమాలు,మరియు ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పట్ల ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో,తొర్రూరు బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్,మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో చేరడం జరిగింది అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుగులోత్ శ్రీనివాస్, స్టేట్ ఎస్సీ సెల్ కో కన్వీనర్ కందికట్ల రాజయ్య,మండల ముఖ్య నాయకులు ఐరెడ్డి ఎల్లారెడ్డి, ఎండి అఫ్రోజ్ ఎస్.కె రఫీక్, ఎండి మహమ్మద్, ఎండి రఫీ ,ఫెరోజ్ ,మాలోతు సీతారాం,దేదావత్ రామ గ్రామ పార్టీ అధ్యక్షులు భూక్య సర్వన్, పిఎసిఎస్ డైరెక్టర్ మాలోతు దేవేందర్, బూత్ కన్వీనర్ భూక్య వెంకన్నమాజీ వార్డు నెంబర్ మాలోత్ రవి, గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు గుగులోతు శ్రీనివాస్, గుగులోతు యాకూబ్, గుగూలోతు నిమ్యా పోతన, గుగులోతు సోమన్న, మరియు తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల నియోజకవర్గానికి 10కోట్ల 40 లక్షలు ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు మంజూరు: ఎమ్మెల్యే కాలె యాదయ్య



**చేవెళ్ల, ఫిబ్రవరి 06 నవభూమి:** చేవెళ్ల నియోజకవర్గానికి పది కోట్ల 40 లక్షలు ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు మంజూరు అయ్యాయని చేవెళ్ళ శాసనసభ్యులు కాలే యాదయ్య తెలిపారు. గురువారం చేవెళ్ల మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. చేవెళ్ళ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా పలు గ్రామాల్లో సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ ల నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో, తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క చొరవతో రూ.10 కోట్ల 40లక్షల సీఆర్ఆర్ (%బాజుూా%) నిధులు మంజూరయ్యాయి అని తెలిపారు. ఈ నిధులతో నియోజకవర్గంలో అభివృద్ధిలో వెనుకబడిన గ్రామాలను అభివృద్ధి చేస్తానని తెలిపారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి సీతక్కలకు ఎమ్మెల్యే యాదయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, షాబాద్ దర్శన్, చేవెళ్ల, ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ లు దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, ఆలంపల్లి వీరేందర్ రెడ్డి, రావులపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల రీ వెరిఫికేషన్ సర్వే





**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి ఫిబ్రవరి 06 (నవభూమి):** జైపూర్ గ్రామ పంచాయతీ లో గురువారం రోజున ఇందిరమ్మ ఇండ్లు రి వెరిఫికేషన్ సర్వే లో భాగంగా లబ్ధిదారుల ఇంటి స్ధలము ను, వారి ప్రస్తుత స్థితి వంటి వివరాలను పరిశీలిస్తున్నా ఎంపిడిఓ జి. సత్యనారాయణ ఎంపీఓ శ్రీపతి బాపు రావు.ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి బి. ఉదయ్ కుమార్, టి. మల్లేష్ జూనియర్ అసిస్టెంట్ మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు

## భీమారం మండలంలో డిఆర్డిఓ ఆకస్మిక పర్యటన





**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి ఫిబ్రవరి 06 (నవభూమి):** భీమారం మండలంలో గురువారం డిఆర్డిఓ కిషన్ పర్యటించారు. మండలంలోని పోలంపల్లి, భీమారం గ్రామపంచాయతీలలో క్యాటిల్ షెడ్, అజొల్ల, గోట్ షెడ్, స్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మాణం మరియు నర్సరీ పనులను పర్యవేక్షించారు. పనులను సకాలంలో పూర్తిచేయాలని సిబ్బందికి సూచించారు. ఆయనతోపాటు ఈ కార్యక్రమలలో ఎంపీఓ సతీష్ రెడ్డి, ఏపీవో జీనత్, ఈసీ శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు

## భవన నిర్మాణ రంగ కార్మికులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

- 16న జరిగే భవన నిర్మాణ రంగం జిల్లా మహాసభను విజయవంతం చేయండి
- ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే రామస్వామి పిలుపు

**చేవెళ్ల, ఫిబ్రవరి 06 నవభూమి :** గురువారం మొయినాబాద్ మండలంలోని అజిజ్ నగర్ లేబర్ అడ్డా దగ్గర ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మొయినాబాద్ మండల ఇన్చార్జి వడ్లసత్యనారాయణ ఆధ్వర్యంలో జిల్లా మహాసభల కరపత్ర విడుదల కార్యక్రమం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె. రామస్వామి హాజరై కార్మికుల తో కలిసి కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ రంగం అడ్డాల దగ్గర కార్మికులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, మొబైల్ టాయిలెట్స్, మంచినీటి వసతి, ఐదు రూపాయలకే భోజనం వంటి సదుపాయాలను కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 16వ తేదీన భవన నిర్మాణ రంగం జిల్లా మహాసభ ఉంటుందని ఈ మహాసభకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మొయినాబాద్ మండల కార్యదర్శి కె శ్రీనివాస్ జిల్లా బిఓసి నాయకుడు రాజు, కార్మికుల పాల్గొన్నారు.



## పేదింటి ఆడపడుచుకు పుస్తె మట్టె లు అందజేసిన పరంజ్యోతి



**చేగుంట, ఫిబ్రవరి 6, నవభూమి-** చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో కడు పేద కుటుంబానికి చెందిన బెదరమైన ఎల్లవ్వ,బాలయ్యల కూతురు ప్రమీల వివాహానికి వాసవి క్లబ్ జోన్ చైర్మన్, మెదక్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు అయిత పరంజ్యోతి పుస్తె మట్టెలు,పెండ్లి చీర అందజేసారు. ఈ సందర్భంగా ప్రమీల కుటుంబ సభ్యులు పరంజ్యోతికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పరంజ్యోతి తో పాటు చేగుంట సొసైటీ డైరెక్టర్ అయిత రఘురాములు,రాజు, చౌదరి శ్రీనివాస్, మాజీ వాట్సఅప్ లో కట్ట శ్రీనివాస్,బెదరమైన స్వామి, మఠం శ్రీశైలం, దొడ్ల రంగయ్య,కొమ్ము ఎల్లం,బెదరమైన సురేష్. చౌదరి రఘురాములు. గడీల యాదగిరి. బెదరమైన ప్రసాద్. కుమ్మరి శ్రీకాంత్. గుండమైన నవీన్ . బెదరమైన నర్సింలు. నీల రాములు గుర్రాల వంశీ. తిప్రమైన మహేష్. బోయిని రాజు. గుండమైన నరసయ్య. ఎగ్గడి కుమార్. వంగ శ్రీధర్. నీల నవీన్. మొల్క శ్రీను. నీలాంజనేయులు.షేర్ పల్లి స్వామి. నీల నవీన్, ఎల్లం తదితరులు పాల్గొన్నారు

## స్వీయ రక్షణ కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి



**మందమర్రి-నవభూమి-** స్వీయ రక్షణ కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని మందమర్రి ఎస్ఐ రాజశేఖర్ అన్నారు. గురువారం పట్టణంలోని స్థానిక అన్నపూర్ణ టిఫిన్ సెంటర్లో హోటల్ యాజమాన్యం సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.నాలుగు సీసీ కెమెరాలలో రెండు సీసీ కెమెరాలు రహదారిని కవర్ చేసే విధంగా ఏర్పాటు చేసినందుకు గాను ఎస్ఐ రాజశేఖర్ టిఫిన్ సెంటర్ యాజమాని అభినందించి సన్మానించారు.అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ ప్రజలు తమ స్వీయ రక్షణ కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని తెలిపారు. వ్యక్తిగత సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్న క్రమంలో, కనీసం ఒక్క కెమెరా అయినా బయట ప్రదేశాన్ని, రోడ్డును కవర్ చేసే విధంగా ఉండాలని ప్రజలను కోరారు.

## మార్కెట్ ఐదు రోజులు కొనుగోలు జెరిగేలా 5 రోజులకు పొడిగింపు

**వికారాబాద్ నవభూమి-** వికారాబాద్ మార్కెట్ లో ఇక నుండి రెండు రోజులు కోగొనుగోలు చేసే మార్కెట్ ఐదు రోజులు కొనుగోలు జెరిగేలా ఐదు రోజులకు పొడిగించటం జరిగింది. మంగవరం అదివారం వదిలి పెట్టి మిగిత ఐదు రోజులు ధాన్యం కొనుగోలు జరుగుతుంది అనీ వికారాబాద్ గ్రీన్ మారచెంట్ అసోషియేషన్ అధ్యక్షులు లిచిగుల పల్లి రమేష్ కుమార్లి మార్కెట్ సెక్రెటరీ లిపసియోదిన్లి తెలిపారు గురువారం వికారాబాద్ మార్కెట్ లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఇనాం ద్వారా ఐదు రోజుల పాటు కొనుగులు చెప్పటటం జెరుగుతుంది అన్నారు రైతులు ఇ అవకాశాన్ని సాధ్వినియోగం చేసుకొని గిట్టు బాటు ధరలు పొందాలి అన్నారు



## జిల్లా ఎస్పీని కలిసిన మోమిన్‌పేట్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుభాష్



**మోమిన్పేట్ ఫిబ్రవరి (నవభూమి)-** వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డిని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిట్టెంపల్లి సుభాష్ మర్యాదపూర్వకంగా కలిశారు గురువారం మోమిన్ పేట్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిట్టెంపల్లి సుభాష్ వికారాబాద్ జిల్లా ఎస్పీ ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోమిన్పేట్ మండలంలో ఎలాంటి అవాంఛన సంఘటనలు జరిగిన వెంటనే ఎస్పీ ఆఫీసు కార్యాలయానికి తెలపాలని అన్నారు మండలంలో ఏ పనులు ఏమేమి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు నాయకులు పోలీస్ శాఖ వారికి ఇబ్బందులు కలగకుండా కార్యక్రమాలు నిర్వహించాలని వారికి సూచించారు సమావేశాలు ప్రోగ్రాములు మీటింగులు ఏర్పాటు చేస్తే పై అధికారులకు సమాచారం ఇవ్వగలరని అన్నారు ఎలాంటి గొడవలకు తావివ్వకూడదు అని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు బందయ్య యువజన నాయకుడు రామచందర్ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బీ కొండాపూర్ మాజీ ఉపసర్పంచ్ తోట రమేష్



**చేగుంట, ఫిబ్రవరి 6, నవభూమి-** చేగుంట మండలంలోని: బి కొండాపూర్ మాజీఉప సర్పంచ్ తోట రమేష్ తోపాటు మెతకుపల్లి సతీష్ రెడ్డి, రంగమ్మ గారి గోపాల్ రెడ్డి, ఖాజీపూర్ శ్రీ కొట్టాల శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తోట రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సుప్రభాత రావు, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు యుగంధర్ రావు జె వెంకటరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రజనక్ ప్రవీణ్ కుమార్, మాజి సొసైటీ చైర్మన్ తాడెం వెంగళరావు, అమరేందర్ రెడ్డి, విజయపాల్ రెడ్డి, అయితే పరంజ్యోతి, జూకంటి రాజు గౌడ్ సంద్రగు శ్రీకాంత్, రాజు, వెంకటేష్, రాధాకృష్ణ మెతుకుపల్లి సతీష్ రెడ్డి గోపాల్ రెడ్డి సీనియర్ నాయకులు తదితరులున్నారు

## మంద పద్మ పార్థివ దేహానికి నివాళులు అర్పించిన మండల నాయకులు





**రాయపర్తి ఫిబ్రవరి 6 (నవభూమి ):** రాయపర్తి మండలం వెంకటేశ్వర పల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు మంద అశోక్ తల్లి మంద పద్మ ఈ రోజు అనారోగ్యంతో మరణించగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు వారి అంతిమ యాత్రలో పాల్గొని, వారి పార్థివా దేహానికి నివాళ్లు అర్పించిన.రాయపర్తి బిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు కార్డురి రత్నాకర్ రెడ్డి, స్థానిక తాజా మాజీ సర్పంచ్ గూబ ఎల్లయ్య, పార్టీ ముఖ్య నాయకులు కార్డురి బాపు రెడ్డి, పొన్నం సతీష్, ఇంతల కుమార్, సామ్రాట్,తదితరులు పాల్గొన్నారు

## పులిమామిడి పెద్ద చెరువులకు నీళ్లు విడుదల చేయాలి



**చేగుంట ఫిబ్రవరి 7 నవభూమి-** మెదక్ జిల్లా చేగుంట మండలంలోని పులిమామిడి పెద్ద చెరువు పైన వెళ్తున్న కొండపోచమ్మ రిజర్వాయర్ కాలువ ద్వారా నీళ్లు తలాపన వెళుతున్న పులిమామిడి గ్రామ ప్రజలకు కెనాల్ కాల్వ ద్వారా ఉపయోగం లేకపోవడంతో గ్రామస్తులు పెద్దమనుషులు కలిసి తాసిల్దార్ నారాయణ కు వినతిపత్రం అందజేయగా నీటిపారుదల అధికారులకు తెలపడంతో అధికారులు వచ్చి నీటిపారుదలను పరిశీలించి పులిమామిడి గ్రామ ప్రజలకు పెద్ద చెరువుకు నీరు అందే విధంగా చూస్తామని ఇరిగేషన్ అధికారులు మరియు తాసిల్దార్ తెలిపారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నారాయణ ఇరిగేషన్ ఏఈ మమత సత్యనారాయణ తాజా మాజీ సర్పంచ్ రేణుక రమేష్ నరసింహారెడ్డి దశరథ గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## తాళం వేసిన ఇంట్లోకి చొరబడి బంగారం,డబ్బులు చోరీ

**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి ఫిబ్రవరి 06 (నవభూమి):** భీమారంలోని ఐటీడీఏ కాలనీలో తాళం వేసిన ఓ ఇంట్లో దొంగతనం జరిగింది. భీమారం ఎస్సై శ్వేత తెలిపిన వివరాల ప్రకారం... రాంటెంకి రంజిత్ కుమార్ జనవరి 31న తన కొడుకు అక్షరాభ్యాసం కోసం సిద్దిపేట మండలంలోని శనిగారం గ్రామానికి వెళ్ళాడు. ఈనెల 5న ఇంటికి తిరిగివచ్చి చూసేసరికి బీరువాలో దాచుకున్న 50వేల రూపాయలు, మరియు 42 వేల విలువగల బంగారం చోరీకి గురైందని గ్రహించి భీమారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ఎస్సై కే శ్వేత కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు



